09ATP09_09ATP09.qxd 10-09-2025 AM 12:08 Page 1



## సరైన యాజమాన్యం పద్ధతులు పాటిస్తే చీడపీడల నుంచి రక్షణ

-వ్యవసాయ శాస్త్రవేత్తలు చంద్రరాయుడు, యుంగధర్

-మోపిడి గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం



మోపిడి గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సరైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా పంటలను చీడపీడల కాపాడుకోవచ్చని కేవీకే శా స్త్రవేత్త చంద్రరాయుడు, ఉద్యాన శాస్త్రవేత్త యుంగధర్ అన్నారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరుగగా వారితోపాటు ఉరవకొండ ఏడీఏ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వేరుశెనగ, మొక్కజొన్న, మిరప, పప్పుశెనగ వంటి పైర్లలో వచ్చే చీడపీడలు, నివారణ చర్యలను వివరించారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్‌టాప్ హైడ్రేడ్ 4జి గులికలను ఎకరాకు 8 కేజీల చొప్పున చల్లుకోవాలన్నారు. దోమ పోటు నివారణకు మీటరు ఒకటి చొప్పున కాలిబాటలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వరిపైరు వేసి 10 రోజులు అయిందని జింక్ లోపం నివారణకు ఎకరాకు 10 కేజీల చొప్పున భూమిలో జింక్ చల్లుకోవాలని సూచించారు. వేరుశెనగ పంట 30 రోజుల నుండి 70 రోజుల పైరు ఉందని పంటకు జిప్సం ఎకరాకు 200 కేజీల చొప్పున వేసుకోవాలన్నారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించి నానో యూరియా వంటి ఉత్పత్తులను వాడడంవల్ల కలిగే ప్రయోజనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనవిజయం సాధిద్దాం తమ నేతకు కానుకగా ఇద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా కన్వీనర్

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 9 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాల్లో ఘనవిజయం సాధించి ఆ రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు కాలవ శ్రీనివాసులకు ఆ విజయం కానుకగా ఇద్దామని తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డి. హిరేహాళ్ మండల పరిధిలోని మురడి గ్రామంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలన్న అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని 16 పంచాయితీలు, 13 ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకుని మన నాయకుడు ఎమ్మెల్యే కాలువకు కానుకగా ఇచ్చేందుకు మనమందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆయన తెదేపా నాయకులకు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగే విజయోత్సవ మహాసభను విజయవంతం చేసేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేస్తూ ముందుకు సాగుదామని మండలం నుండి అత్యధిక సంఖ్యలో సభకు తరలి వెళ్లి మొదటి స్థానంలో నిలిచేందుకు ముందడుగు వేద్దామని ఆయన తెదేపా శ్రేణులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన డి.హిరేహాళ్ మండలంను ప్రథమ స్థానంలో నిలుపుతున్నామని అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్న ఈ సభకు మండలం నుండి అత్యధిక సంఖ్యలో తరలివెళ్లి మండలంకు మొదటి స్థానాన్ని సాధిద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్, ఎంపీటీసీ గంగాధర, ఎంపీటీసీ మొండి మల్లికార్జున, సర్పంచు రుద్రేష్, కోపరేటివ్ సొసైటీ చైర్మన్లు రామకృష్ణ, మల్లికార్జునరెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, తెదేపా శ్రేణులు నారాయణస్వామి, మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, కల్యం తిప్పేస్వామి, హేమారెడ్డి, తిమ్మయ్య, మల్లికార్జునరెడ్డి, మాకాశి వెంకటేశులు, మంజునాథ, గూలెప్ప, మాజీ ఎంపీటీసీ లు వెంకటేశులు, రాజు, అంజిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోమనగౌడు, కోటి బసవరాజు, మరి స్వామి, నాగలాపురం గోవిందు, రాజశేఖర్, బుజ్జయ్య, గాదిలింగ, శంకర్, పొన్నూరుస్వామి, బలరాంరెడ్డి, రామకృష్ణారెడ్డి, గోవిందు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత ప్రభుత్వం వెంటనే తీర్చాలి



మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ నాయకులు

**కనేకల్లు సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

కనేకల్ మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే యూరియా సమస్య ప్రభుత్వం తీర్చాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కోరమండల్ దగ్గర రైతులకు ఏరియా పంపిణీ చేసిన దృశ్యాన్ని పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము అధికారులు వెంటనే స్పందించి రైతులకు వెంటనే యూరియా కనీసం మూడు బస్తాలైన ఇవ్వాలని తెలిపారు. యూరియా కోసం రైతులు ఉదయాన్నే బ్యాంకుల వద్ద తమ పాత పుస్తకాలను వరుసలో పెట్టి ఎండలో నిలబడ్డ దుస్థితి ఈనాడు రైతులకు కలిగిందన్నారు. అధికారులు రైతులకు ఏరియా ఎంత కావాలో ముందు గానే నివేదిక ఇవ్వడంలో విఫలం చెందారన్నారు. ఆ విఫలం వలన ఏరియా కొరత మండలంలో ఏర్పడింది అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమర తాలూకా అధ్యక్షుడు లాల్ ప్రసాద్ లక్ష్మీనారాయణ టి సి మారెన్న రైతులు తదితరులు పాల్గొన్నారు

## గర్భవతులు జాగ్రత్తలు తీసుకోవాలి

- డాక్టర్ మహేశ్వర మారుతి

**గాండ్లపెంట ప్రభాతవార్త సెప్టెంబర్ 9**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించినటువంటి ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి డాక్టర్ మహేశ్వర మారుతి గర్భవతులకు వివరించారు ప్రసవ సమయంలో ముందుగానే ఆసుపత్రికి వెళ్లి అన్ని చికిత్సలను చేయించుకోవాలని అదేవిధంగా గర్భం దాల్చిన సమయం నుంచి కడుపులో పెరుగుతున్నటువంటి బిడ్డకు ఎటువంటి చికిత్స తీసుకోవలో నెల నెల చూపించుకోవాలని ఏవైనా లోపాలు ఉంటే డాక్టర్లు వాటికి సంబంధించినటువంటి చికిత్స ను అందజేస్తారని అన్నిటికీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తారని మధు మేహము రక్తపోటు రక్తహీనత మొదలవాటికి క్లినికల్ సలహాలను ఎప్పటికప్పుడు తెలియచేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## రైతులందరికీ అందుబాటులో ఎరువులు

- తహశీల్దారు అనిల్‌కుమార్



రైతులతో మాట్లాడుతున్న తహశీల్దారు అనిల్‌కుమార్

**బెలుగుప్ప, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో నర్సాపురం, శ్రీరంగాపురం గ్రామాల్లో మంగళవారం యూరియా పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఎరువులను అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తుందని, ప్రతి ఒక్కరైతు ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, యూరియా అనేది తగిన మోతాదులో ఆయా పంటలకు వేసుకోవాలని, అది కూడా వ్యవసాయ అధికారి సూచనల మేరకు వాడాలని పృథ్వీసాగర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ధరకే ఎరువులను ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి కృష్ణవేణి, వీఆర్ఓలు తిమ్మన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు తరలి రండి

**అమరాపురం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



మంజు తారక్

అనంతపురం జిల్లా కేంద్రములో రాష్ట్ర ముఖ్యమంత్రి నవ్యాంధ్రప్రదేశ్ సృష్టకర్త నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ లోనేడు మధ్యాహ్నం ఇంద్రప్రస్థ గ్రౌండ్ అయ్యప్ప దేవాలయం 80 ఫీట్ రోడ్ స్థలంలో పాల్గొంటున్నట్లు మండల క్లస్టర్ కో కన్వీనర్ కనకనపల్లి మంజు తారక్ తెలిపారు. కావున సూపర్ సిక్స్, సూపర్ హిట్ సభను మడకశిర శాసనసభ్యులు ఎం స్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు, గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## వైభవంగా మారమ్మ దేవి ఉత్సవాలు



విశేష పూజల దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కెంకెర గ్రామంలో మంగళవారం మారమ్మదేవి ఉత్సవాలను టిడిపి నాయకుడు వడ్డే భీమన్న నేతృత్వంలో వడ్డే కాలనీ నుండి అమ్మవారి ఉత్సవమూర్తిని ఊరేగింపుగా దినేగుడి వద్దకు తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు జ్యోతుల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు అనంతరం జ్యోతుల విసర్జన కార్యక్రమాన్ని మహిళా మూర్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర బిజెపి ప్రముఖులు బాలు, బాలాజీ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. గ్రామపెద్దలు శివన్న,శ్రీనివాస్ రెడ్డి, తిప్పేస్వామి,గోవిందప్ప, వీరంజి గోవిందు నారాయణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు . అదేవిధంగా ఉప్పార్లపల్లి బసవన్నపల్లి తదితర గ్రామాల్లో కూడా మారమ్మ దేవత ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు ప్రతి ఇంటి నుండి హారతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

అగళి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు వరద రాజులు, సైన్స్ టీచర్ నాగేంద్ర బాబు, గణిత ఉపాధ్యాయురాలు సుహాసిని, ఆర్ట్ ఉపాధ్యాయులు ఓబుళేసులను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు కూడా వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## నానో యూరియా పంటలకు శ్రేయస్కరం

**గోరంట్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



శంకర్ నాయక్

మండలంలో రైతులకు యూరియా అన్ని రైతు సేవ కేంద్రాలకు ప్రణాళిక ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నార్సింపల్లి మరియు గౌనివారిపల్లి రైతు సేవాకేంద్రాలకు యూరియా సిద్ధంగా ఉందని అన్నారు. మల్లపల్లి మరియు మందలపల్లి 1 రైతు సేవాకేంద్రాలకు బుధవారం వస్తుందని తెలిపారు. మిగిలిన కేంద్రాలకు పంటల సాగు విస్తీర్ణం బట్టి ప్రణాళిక బద్ధంగా త్వరలో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రెండు ప్రైవేటు షాపులకు యురియా వచ్చింది. రైతులు సమన్వయం పాటించి పంట వేసిన రైతులు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలి. యూరియా వాడకం తగ్గించాలి.... మోతాదుకు మించి యూరియాను వాడడం వల్ల పంటకు చీడలు మరియు వ్యాధులు ఎక్కువగా వచ్చును.యూరియా ఎక్కువగా వేయడం వల్ల నేలసారం తగ్గి నేల కాలుష్యం జరుగుతుంది. యూరియకు బదులుగా నానో యూరియాను పంటకు పిచికారీ చెయ్యాలి. పంట పెరిగిన తరువాత అన్ని దశలో నానో యూరియాను ఇవ్వవచ్చు. డ్రిప్ ద్వారా అతితక్కువ ఖర్చుతో చేసుకోవచ్చు. వరి పంటకు ముందు పచ్చి రొట్టె ఎరువులను పండించి పూత సమయంలో కలియదున్నలి. జీవన ఎరువులు వాడడం ద్వారా నేలకు సారం పెరుగుతుంది.నేలకు సేంద్రియ ఎరువుల ద్వారా దిగుబడి పెరుగుతుందన్నారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి

**అగళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కోడిపల్లి గ్రామానికి చెందిన రైతు తన పొలం పనుల్లో నిమజ్ఞమై ఉండగడా పాముకాటుకు గురయ్యాడు. పాముకాటుకు గురైన వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.పాముకాటుకు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపిపి రేణుకా కామరాజు హుటాహుటిన బెంగులూరుకు తరలి పోయారు. సదరు విషయమై పోలీస్‌స్టేషన్‌కు కూడా సమాచారం అందించారు.

## రైతులకు అందుబాటులో యూరియా..!

- రైతులు ఎవరు ఆందోళన చెందద్దు



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి ముస్తఫా

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

యూరియా అందలేదని రైతులు ఎవరు ఆందోళన చ్నెదనవసరం లేదని వ్యవసాయ అధికారి ముస్తఫా రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని దర్శనముల, ఏలుకుంట్ల రైతు సేవా కేంద్రాలలో 6.3 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. అదేవిధంగా ధర్మవరం కేంద్రంలో ఎరువుల దుకాణాలకు సిఐఎల్ కంపెనీకి చెందినటువంటి 34 టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని ఇంకా రైతులకు అవసం మైన మేరకు యూరియా అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది. రైతు సోదరులు ఎటువంటి ఆందోళన చ్నెదన అవసరం లేదని రైతులు ఎరువులు సకాలంలో వినియోగించు కోవచ్చును తెలిపారు. ఈ క్రమంలో భాగంగా ఓబుళ నాయన పల్లి గ్రామం లో పొలంబడి పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ముస్తఫా నిర్వహించారు. యూరియా వాడకంపై రైతులకు అవగాహన..! అవసరం మేరకే రైతులు ఎరువులు వాడాలని న్యానో యూరియా వాడకం అధిక ఎరువుల వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను రైతులకు తెలియ జేసి అవగాహన కల్పించారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా వినియోగంపై రైతు సేవా కేంద్ర సిబ్బంది ఔట్ రీచ్ కార్యక్రమం నిర్వహించాలని వ్యవసాయ అధికారి సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అశ్విని,వీఏఏ హేమంత్,సుమిత్ర,రాజేశ్వరి,నందిని,రైతులు పాల్గొన్నారు.

## అంకితభావానికి అందిన గిఫ్టే ఉత్తమ అవార్డు



అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు.

**గోరంట్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

పాలసముద్రం మోడల్ ప్రైమరీ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నీలం అశోక్ కి మండల విద్యాశాఖ అధికారి శ్రీ గోపాల్ మరియు పాలసముద్రం క్లస్టర్ చైర్మన్ శ్రీ రామాంజులు ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సన్మాన గ్రహీత యొక్క సేవలను , కృషిని , తాను పనిచేసిన పాఠశాల నందు చేసిన అభివృద్ధిని , ఉపాధ్యాయ వృత్తిపట్ల గల అంకిత భావాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయ మిత్రులు శేషాద్రి, రాధా రమణ, సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ నాడు నేడు పాఠశాల అభివృద్ధి పనుల్లో పడిన కష్టాన్ని , కరోనా సమయంలో చేసిన సేవా కార్యక్రమాలను , విద్య అవసరాలను గుర్తించి వెనుకబడిన విద్యార్థులకు సహాయం అందించి స్పందించే గుణాన్ని కొనియాడారు. పాఠశాల చైర్మన్ సురేష్ పటేల్ గారు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు వచ్చిన రెండు నెలల్లోనే దాతలు స్పందించేలా స్ఫూర్తి నింపి మన పాఠశాల నందు విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం , మైక్ సెట్ ను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను చేయడం జరిగింది అని , ఇలాంటి ఉపాధ్యాయుడు మన పాఠశాలకు రావడం మన పాఠశాల యొక్క అదృష్టమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ చంద్ర నాయక్ , నాగ లీల, సునంద, సంప్రీతి బాయి , ఆయా శ్రీదేవి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ ఆయేషా , మరియు పాఠశాల విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు శివప్ప, నరసింహమూర్తి, నాగమ్మ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 14న లయన్స్‌క్లబ్ ఉచిత కంటి వైద్యశిబిరం





డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావ్.

**పామిడి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు ఈనెల 14న ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ వ్యవస్థాక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు రఘువీర్‌రావు మంగళవారం 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. ఉచిత కంటి మెగా వైద్యశిబిరంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైన మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేస్తారన్నారు. ఆపరేషన్లకు రెఫర్ అయిన వారిని బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్స్ ప్రత్యేక బస్సుల్లో తీసుకెళ్ళి ఆపరేషన్లు చేసిన తరువాత తిరిగి వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తారని తెలిపారు. కంటి వైద్యశిబిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలు తీసుకుని రావాలన్నారు. మండల ప్రజలు ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావు కోరారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**బుక్కపట్నం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సహకార సంఘం అధ్యక్షులు సింగంశెట్టి చెన్నకృష్ణ పేర్కొన్నారు. బుక్కపట్నం సహకార సంఘానికి సోమవారం 280 ప్యాకెట్ల యూరియా, 150 ప్యాకెట్ల డి ఏ పి సరఫరా అయినట్లు ఆయన తెలియజేశారు. సోమవారం దాదాపు 100 మంది రైతులకు వీటిని సరఫరా చేయడం జరిగిందన్నారు. డిఏపి కొనుగోలుకు రైతులు మొగ్గు చూపడం లేదన్నారు. బుక్కపట్నం మండలంలో రైతులకు ఎరుల కొరత లేకుండా చూస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్న కృష్ణ తోపాటు టిడిపి నాయకులు సంకు నాగభూషణ, వెంకట్రాముడు, కేశవయ్య, వార్తాడి నాగభూషణ, చింతకాయల కేశప్ప, సహకార సంఘం కార్యదర్శి ప్రసాద్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం

- మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మినరసమ్మ

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని, మంగళవారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టి.లక్ష్మి నరసమ్మ, మహిళలతో కలసి గడపగడపకు తిరిగి సూపర్ హిట్ విజయోత్సవ శుభసభకు తరలి రావాలని తెలియజేశారు.

## గర్భవతులు వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటించాలి



గర్భవతులకు సూచనలు చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి

**బత్తలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**


మూడో నెల నిండిన ప్రతి గర్భవతి వైద్యుల సలహాలు పాటించి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మని ఇవ్వాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్( పి ఎం ఎస్ ఎం ఏ ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 45 మంది గర్భిణీ స్త్రీలు రాగా, వీరందరికి బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్. అరుణ్ కుమార్,వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు అందజేశారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ మూడో నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకుని టీటీ ఇంజక్షన్ వేయించుకొని, ప్రతినెల క్రమము తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, మరియు ఉచితంగా రెండుసార్లు స్కానింగ్ పరీక్షలు ఉపయోగించు కొనవలెనని తెలియజే శారు. పోషకాహారము రక్తహీనత గురించి అవగాహన కల్పిస్తూ, ప్రతి గర్భిణీ స్త్రీ ఖచ్చితముగా ఐరన్ మాత్రలు వాడాలన్నారు. అంగన్వాడి సెంటర్లో ఉచితంగా అందించే పోషకాహారము, గుడ్లు తీసుకొనవలెను, ఈ జాగ్రత్తలన్నీ పాటిస్తూ, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని, తెలియజేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణి స్త్రీలకు సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ గౌరమ్మ, ఫార్మసిస్ట్ సరస్వతి ల్యాబ్ టెక్నీషియన్ రాఘవేంద్ర,ఆరోగ్య కార్యకర్తలు, మిడలెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్యుడైన ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు అనుమతిప్పించండి

-ఈటిఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటరామయ్య

గిరిజన శాఖామంత్రికి వినతి

**అనంతపురం సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**



గిరిజన శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతి పత్రం అందజేస్తున్న ఈటిఎఫ్ అధ్యక్షుడు వెంకట రామయ్య

గిరిజనులు ఆరాధ్య దైవంగా కొలుస్తున్న ఏకలవ్య విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇప్పించాలని ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ (ఈటిఎఫ్)ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై.వెంకట రామయ్య గిరిజన శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణికి మంగళవారం వినతిపత్రం అందజేశాడు. జిల్లా కేంద్రంలో అన్ని కులాల వారి ఆరాధ్యులైన విగ్రహాలను ఏర్పాటు చేశారని. గిరిజనల కులదైవ్యమైన ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు అధికారయంత్రాంగం కుంటిసాకులు చెపుతూ దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎరుకుల జాతి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని, జాతీ పరిరక్షణ కోసం విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు. ఈ వినతిలో భాగంగా విగ్రహం ఏర్పాటుతో పాటు టవర్‌క్లాక్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఏకలవ్య నామకారణం చేయాలని, స్థానిక సంస్థల్లో రోస్టర్ ప్రకారం ఎస్టీలు వున్న ప్రాంతాల్లో ఎస్టీలకే రిజర్వేషన్ కేటాయించాలని, గిరిజనలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్, 50 ఏళ్ల వయస్సు దాటిని వారికి పింఛను, బ్యాక్‌ల్యాగ్ పోస్టులు భర్తీ, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం, భూమిలేని పేదలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు భూమి కేటాయింపు, గిరిజనులపై దాడులను అరికట్టేందుకు ఎస్సీ,ఎస్టీ నిరోధక చట్టాన్ని పకడ్బందీ అమలు, కార్పొరేషన్‌కు వచ్చే సబ్సీడీ మొత్తాన్ని గిరిజనులకే కేటాయించాలన్న పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి ఈటిఎఫ్ అధ్యక్షుడు వెంకట రామయ్య వినతి చేయగా మంత్రి అందుకు సానుకూలకంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చింది.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను జయప్రదం చేయండి

- కార్పొరేషన్ డైరెక్టర్లు ఇంటింటా ప్రచారం



నగరంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేషన్ల డైరెక్టర్లు

**అనంతపురం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**


అనంతపురం నగరంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" సభ విజయవంతం చేయాలని నగరంలో మంగళవారం పలువురు కార్పొరేషన్ల డైరెక్టర్లు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పద్మశాలి, వాల్మీకి,రజక,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి.ఎల్.ఎన్. మూర్తి, పరమేష్,కడియాల కొండ లు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ హిట్ గా పథకాలు అందజేయడం జరుగుతుందని, అందుకు అనంతపురం వేదికగా చేపట్టిన ఈ సభ విజయవంతం కొరకు స్థానికంగా ఉన్న మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒక గొప్ప వేడుకను నిర్వహిస్తున్నటువంటి స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, టిడిపి,జనసేన, బిజెపి రాష్ట్ర నేతలు ప్రముఖులు అందరూ పాల్గొంటున్నారు వారికి అనంతపురం నుండి ఘన స్వాగతం పలికి మహాసభను జయప్రదం చేద్దామని వాళ్లు పిలుపునిచ్చారు

## నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు

రెండవ శనివారం వర్కింగ్ డే

**కొత్తచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



డిఈఓ జి కృష్ణప్ప

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలల కు, ప్రైవేటు పాఠశాలలకు నేడు బుధవారం సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో బుధవారం పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించడం జరిగింది అన్ని పాఠశాలలో ఈనెల 13వ తేదీ రెండవ శనివారం అన్ని పాఠశాల లు పనిచేయాలని ఆదేశించారు.

08ATP09_08ATP09.qxd 09-09-2025 PM 11:54 Page 1



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

- బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గద్దల నాగభూషణం

**గుంతకల్లు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ట్రిబుల్ పీ విధానం తమ సామాజిక వర్గం అభివృద్ధి కోసం కాదని ప్రభుత్వంలోని పెద్దల లంచాల కోసం ఏర్పాటు చేసుకున్నారని ధ్వజమెత్తారు. కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం మంత్రి నారాయణ సొంత వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా వుందని ఆరోపించారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అసమర్థత వల్లే ప్రభుత్వం నిర్వహించాల్సిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బైనేని శ్రీనివాసరాజు, నాయకులు వెంకటకొండయ్య, జామిని, నాగవేణి, సిరిశెట్టి పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన టిడిపి నాయకులు



జశ్వంత్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీనివాసులు కుమారుడు జశ్వంత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న నాయకులు మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించరు. ఈ సందర్భంగా జశ్వంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ అధైర్యం చెందొద్దని మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల అధ్యక్షులు అభిలాష్, మండల సమన్వయకర్త ఈ.జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, జయప్రకాష్, నాయనపల్లి సర్పంచు లక్ష్మీనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సదాశివరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, రామాంజినమ్మ, పరిమళ, వీరశేఖర్, కొండూరు సిద్ధార్థ, మగ్గం మూర్తి, చెన్నప్ప, శివశంకరయ్య, మంజునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు అన్నదానం



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**లేపాక్షి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పౌష్టికాహారాన్ని అందచేశారు. మంగళవారం లేపాక్షి పిహెచ్‌సిలో దాదాపు 65 మంది గర్భవతులకు డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు సలహాలు అందచేశారు. మధ్యాహ్నం రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఓ సీతామాలక్ష్మి, ఎంపిహెచ్‌ఇఓ సుబ్రహ్మణ్యం, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరుకు తరలిన వైకాపా నాయకులు



అన్నదాత పోరు కార్యక్రమానికి వెలుతున్న నాయకులు

**లేపాక్షి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

పెనుకొండలోని ఆర్డీఓ కార్యాలయం ముందు మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమానికి లేపాక్షి మండలం నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల వైకాపా కన్వీనర్ నిసార్‌అహ్మద్, మండల ఉపాధ్యక్షుడు అంజన్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతులకు బాసటగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తోందన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసమే అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల వైకాపానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియాకు కొదవలేదు

-రైతులు ఆందోళన చెందవద్దు : మండల ప్రత్యేక అధికారి సుదర్శన్

**లేపాక్షి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని రైతులకు యూరియా కొదవలేదని అవసరమైన మేర పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని మండల ప్రత్యేక అధికారి సుదర్శన్, ఏడిఏ కృష్ణయ్యలు సూచించారు. మంగళవారం మండలంలోని మానేపల్లి, లేపాక్షి-3 రైతు సేవా కేంద్రాల్లో 140 బస్తాల చొప్పున రైతులకు యూరియాను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యూరియా కంటే నానో యూరియా తోనే పంటల్లో అధిక దిగుబడి సాధ్యమన్నారు. కేవలం 30 శాతం యూరియాను మాత్రమే పంటలు గ్రహిస్తాయన్నారు. నానో యూరియాను వంద శాతం పంటలు తీసుకొని అధిక దిగబడులు వస్తాయన్నారు. మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మానేపల్లి గ్రామంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రాబోయే కాలంలో పంటలకు మందులు పిచికారి చేయడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం డ్రోన్ విలువ 9.80 లక్షలు వుందని అందులో 80 శాతం ప్రభుత్వం సబ్సిడీ రూపంగా ఇస్తుందన్నారు. ఐదుగురు ఒక గ్రూపుగా కలిసి డ్రోన్ కొనుగోలు చేయవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ సౌజన్యలక్ష్మి, వ్యవసాయ అధికారి శ్రీలత, విఆర్‌ఓలు, పోలీసు సిబ్బంది, ఆర్‌ఎస్‌కె సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత వెన్ను విరిచిన కూటమి ప్రభుత్వం

- యూరియా అందించడంలో ఘోర వైఫల్యం
- కక్ష సాధింపులే ఎజెండాగా పాలన సాగిస్తున్న ప్రభుత్వం
- అన్నదాత పోరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైవిఆర్



ర్యాలీలో పాల్గొన్న వైకాపా శ్రేణులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

కూటమి ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతన్న వెన్ను విరిచిందని వైఎస్‌ఆర్‌సిపి మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. సకాలంలో యూరియా అందించడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందన్నారు. కక్ష సాధింపులే ఎజెండాగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని మండి పడ్డారు. మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయం నుండి వైకాపా శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి ఆర్డీఓ కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా వైవిఆర్ మాట్లాడుతూ కూటమి నాయకులే కృత్రిమ కొరత సృష్టించి ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించారని ఆరోపించారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పాటు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు తామే ఇన్సూరెన్స్ చెల్లించామని గుర్తు చేశారు. గుత్తి మండలం బేతాపల్లి వద్ద సోలార్ హబ్ కోసం రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తున్నారని విమర్శించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శిస్తే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బూతులు తిట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతు కుటుంబం నుండి వచ్చానని చెబుతున్న జయరాం రైతు నాయకులకు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వడం తెలియదా అని ప్రశ్నించారు. అధికార దాహం కోసం అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. హామీలు అమలు చేసేదాకా ప్రజల పక్షాన పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, పట్టణ, మండల కన్వీనర్లు ఖలీల్, రాము, రైతు సంఘం నాయకులు బాబురావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు లింగన్న, ఎస్‌టి సెల్ నాయకులు గోవింద్‌నాయక్, విద్యార్థి విభాగం నాయకులు అబ్దుల్ బాసిద్, గుత్తి, పామిడి మండలాల నాయకులు ఈశ్వర్‌రెడ్డి, రామకృష్ణనాయక్, నారాయణరెడ్డి, ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి, వాల్మీకి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

జిఎస్‌టి సుంకాలు తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇల్లూరి భవన్ నుండి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గుదలతో పేద, మధ్యతరగతి వారు వినియోగించే ఎలక్ట్రికల్ వస్తువులు, ఇన్సూరెన్స్ పాలసీలు, మెడికల్‌కు సంబంధించిన మందులు తక్కువ ధరకే లభిస్తాయన్నారు. అలాగే విదేశీ వస్తువులు మాని స్వదేశీ వస్తువులు వాడాలని పిలుపునివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రపంచ ఆర్థిక అభివృద్ధిలో భారతదేశం 3వ స్థానంలో నిలవడం దేశ ప్రధాని ఆర్థిక సంస్కరణలే కారణమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్, నాయకులు కొలిమి శేఖన్న, కొలిమి రామాంజనేయులు, దాసరి శ్రీనివాసులు, విజయలక్ష్మి, గుర్రం సూర్యనారాయణ, బండారు కృష్ణమూర్తి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## సాంప్రదాయ క్షవర వృత్తిని కాపాడాలంటూ ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సాంప్రదాయ క్షవర వృత్తిని కాపాడాలని కోరుతూ నాయిబ్రాహ్మణ సేవా సంఘం, క్షవర వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో పలు ప్రజాసంఘాలను కలుపుకుని మంగళవారం పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక మస్తానయ్య దర్గా నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి గుండా మార్కెట్ మీదుగా వాల్మీకి సర్కిల్ చేరుకుంది. ఈ సందర్భంగా క్షవర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, రజక సంఘం రాష్ట్ర నాయకులు దేవేంద్రప్ప, కాటికాపారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగ్గలి రమేష్, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి పరిశ్రమలు లేవన్నారు. డిగ్రీలు చదువుకుని కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న యువకులు కార్పోరేట్ సెలూన్ల దెబ్బకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. క్షవర వృత్తిదారులకు ప్రభుత్వం విరివిగా రుణాలు ఇచ్చి వారి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇతర రాష్ట్రాలు నుండి ఇతర కులాల వారు ఇక్కడికి వచ్చి కార్పోరేట్ సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు అలాంటి వారికి అనుమతి ఇవ్వకూడదని కోరారు. ప్రజా ప్రతినిధులు స్పందించి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పోరేట్ సెలూన్లను పూర్తిగా తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు స్వామిదాస్ మాదిగ, ఆనంద్, క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిన్నే మస్తాన్, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, తిమ్మప్ప, డివైఎఫ్ఐ నాయకులు సురేంద్రబాబు, ఉలిగప్ప, మహిళా సంఘం నాయకురాలు జ్యోతి, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సేవకులు దేవుని కోసం సాక్షిగా జీవించాలి

- జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు.

సేవకులు దేవుని కోసం సాక్షిగా జీవించాలని అనంత జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలియజేశారు. మంగళవారం అనంతజిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 63వ సర్వసభ్య సమావేశము రా చానపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరంలో అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా దైవ సేవకులు పాటలు పాడి దేవునినామాన్నిఘనపరిచారు. స్థానిక యేసు కృపా మందిరం సంఘ కాపరి పాస్టర్ నవీన్ కుమార్ ఆరాధనజరిగించారు. ముఖ్య ప్రసంగీకులు: రెవ. సంతోష్, బెల్గాం, కర్ణాటక. దైవ సేవకులు అందరూ ఆత్మలో బలము పొందుకొని దేవుని కొరకు సాక్షిగా జీవించాలని అట్టి ఆధ్యాత్మిక జీవితము ఉపవాస ప్రార్థన ద్వారానే కలుగునని ప్రతి సంఘ కాపరి దేవుడు వారికిచ్చిన పరిచర్య కాపాడబడుటకు,విస్తరింపబడుటకు బలవంతుడైన సాతానును బంధించుటకు బలవంతులు కావాలని, మనలో ఉన్నవాడు లోకంలో ఉన్నవాని కంటే గొప్పవాడు సర్వశక్తిమంతుడు. మనము ఆ సర్వశక్తుడైన దేవుని కాపరిగా కలిగి ఉన్న ఎడల మనలను తన శక్తితో నింపుతాడు అందరూ పరిశుద్ధాత్మ లో శక్తిమంతులై ఉండాలని బోధించారు. బ్రదర్ ఎం క్రాంతి కుమార్ ది కింగ్స్,టెంపుల్,చర్చ్,హైదరాబాద్ వాక్య సందేశమును తర్జుమా చేశారు.అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు,సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే,ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా,పాస్టర్.విజయ్, సింహ పాల్గొన్నారు.అధ్యక్షులు: రెవ. బందెల రాజుప వోబైబిల్,మిషన్, శుభాకాంక్షలు తెలియజేశారు.సలహాదారులు పాస్టర్ శాంసన్ నాయక్, పాస్టర్ గిద్యోను, పాస్టర్ చల్లా కిషోర్ చౌదరి,పాస్టర్ ప్రకాష్ బాబు పాస్టర్ వీరేష్, పాస్టర్ పాల్ ఆరన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థన కోఆర్డినేటర్ పాస్టర్ శాంత వర్ధన్ పాల్గొన్నారు. దైవజనులందరూ దేశము కొరకు రాష్ట్రం కొరకు ప్రత్యేకంగా అనారోగ్యముతో హాస్పిటల్లోచికిత్స పొందుతున్న వారి కొరకు ప్రార్థించారు. అసోసియేషన్ విచ్చేసిన అతిధులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. పాస్టర్.వి.మనష్షేప్రార్థన, .గౌరవఅధ్యక్షులు: రెవ. బందెల రాజుఆశీర్వాదప్రార్థనతోకార్యక్రమము ముగించి అనంతరం సభ్యులందరికి ప్రేమ విందు కల్పించారు.

## సూపర్‌హిట్ సభకు భారీగా తరలి రండి



మహిళలను బొట్టు పెట్టి సీఎం సభకు ఆహ్వానిస్తున్న దృశ్యం

**రామగిరి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

అనంతపురంలో బుధవారం జరిగే సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గ్రామగ్రామాన టిడిపి నాయకులు మరోవైపు వెలుగు సిబ్బంది సీఎం సభకు ఆహ్వానించడానికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి సభకు తరలించాలని తెలుగు మహిళలు ఆహ్వానించారు. మహిళలకు అందుతున్న పథకాల గురించి తెలియజేసి సభను విజయవంతం చేయడానికి అందరం కలిసి వెళ్దామన్నారు. మహిళలతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు ఆహ్వానించారు.

## రామగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ

**రామగిరి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



డాక్టర్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ చెన్నారెడ్డి

మండల కేంద్రమైన రామగిరిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ చెన్నారెడ్డి తనిఖీ చేశారు. ఆయన ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఇమ్యునైజేషన్ గురించి ఆరాతీశారు. సిబ్బంది పనితీరు, హాజరు శాతం గురించి డాక్టర్ ప్రతాప్‌తో ఆరా తీశారు. చెన్నారెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన సమయంలో వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య సేవల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం

**పావగడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

ఉత్తమ సమాజ నిర్మాణం కావాలంటే సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమని స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షులు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్.వి.వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌ఎస్‌కె బయలు రంగమందిరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు ఉత్తమ విద్యను బోధించాలన్నారు ఉపాధ్యాయుల బోధనా తీరుపైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. తల్లిదండ్రుల కంటే గురువుల పైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ స్థానం గురువుల దేనని తెలిపారు. పావగడ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. సిద్ధాపురం దగ్గర 35 కోట్ల రూపాయల ఖర్చుతో కార్మిక శాఖ పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. 70 కోట్ల రూపాయలతో రెండు పాఠశాలలు కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. తాలూకాకు 4 కెపిఎస్ పాఠశాలలు మంజూరు అయినట్లు తెలిపారు. డిసెంబరులో 2 వేల మెగావాట్ల సోలార్ పార్కు నిర్మాణానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 140 కోట్ల ఖర్చుతో బైపాస్ రోడ్డు నిర్మాణం, 24 కోట్ల రూపాయల ఖర్చుతో నాగమడక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు అంతేగాక పావగడ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు 1500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే ఎం తిమ్మరాయప్ప, ఈవో ఉత్తమ్, బిఈఓ రేణుకమ్మ, పావగడ మున్సిపాలిటీ అధ్యక్షులు సుధేష్ కుమార్, మాజీ అధ్యక్షులు రాజేష్, కౌన్సిలర్ టెంకాయల రవి, బిఆర్సి వెంకటేశప్ప, నోడల్ అధికారి వేణుగోపాల్ రెడ్డి , కట్టా నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పలుకుతున్న వ్యవసాయ శాఖ మంత్రికి స్వాగతం పలికిన ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్



**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

అనంతపురంలో బుధవారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రిఅచ్చెన్నాయుడుకు రాప్తాడు మండలం మార్తూరు టోల్ ప్లాజా వద్ద మంగళవారం అనంతపురం వ ఎడి ఎ జి. ఎం. అల్తాఫ్ అలీఖాన్, రూరల్ మండలం ఏ ఓ వెంకటకుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

మంత్రి అచ్చం నాయుడుకు స్వాగతం అధికారులు.

## పాడిరైతుల సంక్షేమమే లక్ష్యంగా సంగం డెయిరీ ముందుకు సాగుతుంది

- సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాల నరేంద్ర, మేనేజర్ రవి బాలాజీ.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**



పాడి రైతుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర

అనంత జిల్లాలోని పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా సంగం డైరీ ముందుకు సాగుతుందని ఆ డైరీ చైర్మన్ దూళిపాల నరేంద్ర, మేనేజర్ రవి బాలాజీ పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం మన్నిల గ్రామంలో ని సంగం డెయిరీ లో పాడిరైతులు మరియు పాలసేకరణ ప్రతినిధుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ చైర్మన్ మరియు పొన్నూరు శాసన సభ్యులు శ్రీ ధూళిపాళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ ఎల్లవేళలా పాడిరైతుల అభివృద్ధికే పనిచేస్తుందని, పాడిరైతుల సంక్షేమంలో భాగంగా సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు నాణ్యమైన పశుదానా, మినరల్,మిక్స చర్అందిస్తున్నట్లు తెలిపారు.పాడిపశువులకు సబ్సిడీపై పశుబీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులు పాడిపెంపకం కోసం క్రొత్తగా పాడి పశువుల కొనుగోలు చేయాలని భావిస్తే వారు బ్యాంకులకు అసలు చెల్లిస్తే వడ్డీ మరియు పశుభీమా లో ఎక్కువ సబ్సిడీ సంగం డెయిరీ భరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ ఆర్ ఎం డా వై పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంగం డెయిరీ అందిస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ ఏ డి డా సురేష్ పాల్గొని పశుసంవర్ధక శాఖ అందిస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి ని డా ఉషా, మన్నీల సర్పంచి త్రిలోక్, సంగం డెయిరి జోనల్ మేనేజర్స్ రవి బాలాజీ, కోనేని ఆనంద్ కుమార్, అమ్మినేని రవి , వెంకట రమణ నాయుడు మరియు మేనేజర్స్ డా ప్రణయ్, నాగరాజు, డా బాలసుబ్రమణ్యం, నాగరాజ, డా శ్రీనివాస్, శేఖర్ మరియు సిబ్బంది మరియు పాడిరైతులు పాలసేకరణ ప్రతినిధులు పాల్గొన్నారు

## అన్నదాత పోరుకు కదలి వెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకులు



అన్నదాత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకులు.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని రైతులందరికీ తీవ్రమైన అన్యాయం చేయడం జరుగుతుందని కావున కూటమి ప్రభుత్వమురైతులకు చేస్తున్న అన్యాయానికి నిరసనగా సెప్టెంబర్ 09 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలో రైతులు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలతో కలిసినియోజవర్గాల సమన్వయకర్తలు, అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించి , ఆ డివిజన్ రెవిన్యూ అధికారులకు వినతి పత్రం అందజేయాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అనంత రూరల్ మండలం లోని వివిధ గ్రామాల నుంచి వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో అన్నదాత పోరు కార్యక్రమానికి తరలివచ్చి ఆ కార్యక్రమం విజయవంతం చేశారు. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, అనంత రూరల్ మండలం రాచాన పల్లి పంచాయతీ నుంచి గ్రామ సర్పంచ్, ఆంజనేయులు యాదవ్, ఎంపీటీసీ గౌస్, చేనేత విభాగ అధ్యక్షులు ఉట్టి బాలకృష్ణ, నాయకులు మాధవ రెడ్డి, పూజారి రామ్మోహన్, అశోక్ రెడ్డి,వెంకటేష్,వీరేష్, శుభహన్,దేవా, రామాంజ నేయులు, శ్రీహరి, చెన్నారెడ్డి, నాగార్జున రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, నల్లప్ప, మోహన్, ఫయాజ్, నరేష్,అభి,తరలివెల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు.

## "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ ను విజయవంతం చేయండి:హరీష్ బాబు

**తాడిమర్రి సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త)**



సమావేశంలో మాట్లాడుతున్న హరీష్ బాబు

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సూపర్ సిక్స్ సూపర్ హిట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరై కూటమి ఐక్యతను చాటాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆఫీస్ ఇంచార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో సభను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నేడు (సెప్టెంబర్ 10)న అనంతపురంలో నిర్వహించనున్న "సూపర్ సిక్స్ సూపర్ హిట్" సభ విజయవంతం చేయడానికి ధర్మవరం నియోజకవర్గంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈ నేపథ్యంలో తాడిమర్రి మండలం నుండి కూడాభారీ జన సమీకరణ చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

నియోజకవర్గంలోని అన్ని మండలాల బీజేపీ అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకొని నాయకులు కార్యకర్తలతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను బహిరంగ సభకు తరలించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సభ విజయవంతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర చర్చ జరిపారు.జన సమీకరణ, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు, వాహన సదుపాయాలు మరియు స్థానిక నాయకత్వంతో సమన్వయం వంటి అంశాలపై విశదీకరణగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేవరరామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఆర్వేటి ఆనంద్, ఉపాధ్యక్షులు అను గుత్తి రమణ, వన్నూరు రెడ్డి,గంగాధర్, ఏటుకూరి నాయుడు, బిల్లే చంద్రమోహన్, తోపాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

06ATP09_06ATP09.qxd 09-09-2025 PM 11:18 Page 1



# యూరియా కొరతను నివారించలేని కూటమి ప్రభుత్వం

- వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య



ఎరువుల కొరతపై ఖాళీ యూరియా సంచులతో వినూత్న ప్రదర్శన నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

అందరికీ అన్నం పెట్టే రైతన్నకు పంటలు పండించే ఎరువులను క్రిమిసంహారక మందులను తరపున చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. వైసిపి కేంద్ర పార్టీ కార్యాలయం పిలుపుమేరకు కళ్యాణదుర్గం పట్టణములు మంగళవారం వాల్మీకి సర్కిల్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ఖాళీ యూదుల సంఖ్యలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు రైతులు ధరించి పంచ కట్టు సాంప్రదాయ దుస్తులతో ర్యాలీలో పాల్గొని అలరించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, పరిశీలకులు మోహన్ రెడ్డి, కానీ ఇక నాయకులు చందన శివాజీ గోళ్ళ వెంకటేశులు హనుమంతరాయుడు నారాయణపురం వెంకటేశులు గోపారం శ్రీనివాసులు మురళి ఈటిగ సుధీర్ వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున తల్లి వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక




ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు

**కంబదూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

కంబదూరు మండల ఏపీ టీ ఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికను కంబదూరు మండలంలోని నూతిమడుగు గ్రామం లో మంగళవారం జరిపారు.ఏపీ టీ ఎఫ్ మండలాద్యక్షులుగా సుధాకర్ ,ప్రధాన కార్యదర్శిగా అక్కులన్న ను ఎన్నుకున్నారు. ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,రాష్ట్ర కార్యదర్శి పాతి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య,రాష్ట్ర మాజీ కార్యదర్శి నరసింహులు, ఎన్నికల పరిశీలకులుగా కృష్ణ,గురుమూర్తి, భువనేంద్ర, నాగ లింగారెడ్డి, వీరాంజనేయులు,ఎర్రి స్వామి,తదితర ఉపాధ్యాయులు కలసి నూతన కార్య వర్గ సభ్యులను ఈ సందర్భంగా అభినందించి ,శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన సదస్సు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం,పరిధిలోనిపిల్లలపల్లి గ్రామం నందు" యూరియా వాడకం పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి, కృష్ణ తేజ గారు, రైతు సోదరులు ఎరువులను భూసార పరీక్షలు అనుసరించి అవసరం మేరకు సూచించిన పంటలలో యూరియా వాడినచో నేల ఆరోగ్యం కాపాడుకోవడమే గాక తక్కువ ఖర్చుతో పంట ఉత్పత్తులను పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా వివరించారు మరియు ఉద్యాన శాఖ 2025 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి పథకాలైన ఎమ్ఐ డి హెచ్ లో కొత్త తోటల విస్తరణ కింద నేరేడు, మామిడి,ఫార్మపాండ్స్, సోలార్ కోల్డ్ రూమ్స్, కోల్డ్ స్టోరేజస్,ఆర్ కే వైలో శాశ్వతం పందిర్లు ( ద్రాక్ష, కాకర, బీర ),ప్లాస్టిక్ క్రేట్స్ టమాటో (100) మామిడి (250) ఒక హెక్టారుకి బాక్సులు కొని బిల్ ఇచ్చినట్లుయితే వారికీ 4050 రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు ముక్యంగా ఎస్ సి/ఎస్ టిలకు మొదటి ప్రాధాన్యత వుంటుందని చెప్పడం జరిగింది. అనంతరం క్షేత్రస్థాయిలో ఉధ్యాన పంటలను పరిశీలించారు, పంటల వారీగా యూరియా మోతాదును రైతులకు వివరించారు. అలాగే రైతులకు ఉన్న సందేహాలను కూడా అడిగి తెలుసుకున్నారు. కావున పైన తెలిపిన ఉధ్యాన పథకాలను కూడా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తేజ గారు, ఉద్యాన అధికారి కళ్యాణదుర్గం, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయిక్రీడా పోటీలకు బ్రహ్మసముద్రం విద్యార్థి ఎంపిక

**బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నిమ్మగ ళ్ళు జిల్లాపరిషత్ పాఠశాల లో జరిగిన ఫిఫ్త్ అసోసియేషన్స్ాయి. సేపార్క్ టక్ రావ్ పోటీలలో బ్రహ్మసముద్రం (మండల) పాఠశాల విద్యార్థి హెచ్ రాఘవేంద్ర అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రమోళి,పి ఈ టి ఇబ్రహీం తెలియజేశారు. ఈనెల 13 మరియు 14 తేదీలలో ఉరవకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు విద్యార్థికి ఉపాధ్యాయులు వెంకటనారాయణ, హనుమంత రెడ్డి, రవికుమార్ పాఠశాల సిబ్బంది అభినందించారు.

# ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించాలని వినతి



జడ్పిటిసికి వినతిపత్రం అందిస్తున్న మహిళలు

**అగళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్దరించాలని అగళి మండల జడ్పిటిసి ఉమేష్‌కు, సర్పంచు లక్ష్మమ్మ ఇతర నాయకుల తీర్మాణాన్ని చేస్తూ ప్రధాన మంత్రి, హోం మంత్రికి మెమోరాండం ఇస్తూ అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల కుటుంబాలకు విద్య, వైద్యం, తాగునీరు వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేసూ_ ఆర్డిటి కౌంట్స్‌ను పునరుద్దరించాలని, ఆర్డిటి కార్యక్రమాలు యదావిధిగా కొనసాగేలా చూడాలని మండలం తరుపున ఆర్డిటి సంస్థ సంఘం మహిళలు, అభిమానులు కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి కూడా విన్నవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ముద్దరాజు, సింగిల్ విండో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణి

**గాండ్లపెంట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కటారుపల్లి రైతు భరోసాకేంద్రం నందు వ్యవసాయ అధికారి మరియు తాసిల్దార్ ఆధ్వర్యంలో రైతులకు యూరియాపంపిణీ చేపట్టారు ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క బస్తా చొప్పున పంపిణీ చేశారు అయితే రెండు మూడు రోజుల్లో కావాల్సిన యూరియా అందుబాటులో ఉంటుందని ఏవో షాదాబ్ పేర్కొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం




అవార్డు గ్రహీత శ్రీధర్ ను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న కోనంకి శ్రీధర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హర్షలత ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం అవార్డు గ్రహీత శ్రీధర్ కు ఘన సన్మానం నిర్వహించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి శ్రీధర్ అధ్యాపకుని స్థాయిలో ఉత్తమ పురస్కార అవార్డున అందుకోవడం ప్రభుత్వ కళాశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపల్ జయరామిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ జనార్దన్ రెడ్డి, జిల్లా జి సి టి ఏ సెక్రెటరీ బాలాజీ నాయక్, ఆర్ట్స్ కళాశాల సీఈవో తిరుమలేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శేషయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సూర్య నాగిరెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ప్రభావతి, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ జ్యోత్స్న, ఎగ్జామ్స్ కోఆర్డినేటర్ చాముండేశ్వరి, అధ్యాపకులు శైలజ రాని శ్యాం ప్రసాద్, శశికిరణ్, కవిత, మోనిక సాయి,రాధాకృష్ణ ,కలిముల్లా రుక్మిణి, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు యోగేశ్వర్ నాయుడు, చలాపతి ,కేశవులు ఎన్ఎస్ఎస్ అధికారి రవిశంకర్ అలీ, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన



తాసిల్దార్ ఏవోను నిలదీస్తున్న రైతులు

**కనేకల్లు సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

కణేకల్లు క్రాసింగ్ కోరమండల్ దగ్గర యూరియా కోసం తాసిల్దార్, వ్యవసాయ అధికారులను రైతులు నిలదీశారు.కణేకల్లు పంచాయతీ పరిధిలోని కోరమాండల్ యూరియా డీలర్ వద్ద సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కణేకల్లు క్రాసింగ్ వద్ద తాసిల్దార్ బ్రహ్మయ్య, వ్యవసాయ అధికారి జగదీష్ ను రైతులు ఘెరావ్ చేసి నిలదీశారు . వరి పత్తి తదితర పంటలకు యూరియా ఎరువు అత్యవసరంగా అవసరం ఉన్నప్పటికీ సరఫరా లో తీవ్ర ఆలస్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువు కోసం తెల్లవారుజామునే డీలర్ వద్ద లైన్లు కట్టి వేచి ఉన్నా సరిపడా సరఫరా అందడం లేదని వారు ఆరోపించారు.రైతులు మాట్లాడుతూ, విత్తనం వేసిన తర్వాత యూరియా దొరకకపోతే పంట నష్టపోతుంది మా పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే సరఫరా చేయాలని కోరారు కొంతమంది రైతులు తీవ్రంగా స్పందించి, వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తాసిల్దార్ బ్రహ్మయ్య, వ్యవసాయ శాఖ అధికారి జగదీష్ పై రైతులు , త్వరలో సరఫరా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సరఫరా సరైన సమయంలో అందకపోతే పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో రైతులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ సంఘటన వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు తక్షణమే స్పందించి సరఫరా లోపాన్ని పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు

# కూటమి సభను విజయవంతం చేయాలని పిలుపు



మాట్లాడుతున్న తెదేపా నాయకులు

**కణేకల్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

నేడు బుధవారం జిల్లా కేంద్రంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంను విజయవంతం చెయ్యాలని టీడీపీ కన్వీనర్ లాలెప్ప, చెరువు సంఘము అధ్యక్షులు బిటి రమేష్, ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఛ్యాద్ బాషా,మాబుసాబ్, టీడీపీ యువత పట్టణ అధ్యక్షులు షేక్ ముజ్జు, టీడీపీ పట్టణ అధ్యక్షులు అనిల్,లు కోరారు, మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చెయ్యాలని కోరారు, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు పెన్షన్లు పెంపు అయితేనేమి మహిళలకు ఉచిత బస్సు అయితేనేమి ఫ్రీ సిలిండర్లు అయితేనేమి ఫ్రీగా ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు అన్నారు. ఇలాంటి కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమం లో ఫకృద్దీన్, మూలింటి శ్రీకాంత్ అల్తాఫ్, శేఖర్, నితీష్, మంజు, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాను వాడండి అధిక దిగుబడిని సాధించండి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

**అగళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా నానో యూరియా వినియోగంపై రైతులకు ఏఓ నాగరాజు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రతి రైతు సేవాకేంద్రంలో రైతు సేవా కేంద్రం ఉద్యోగి తన పరిధిలో ఉన్న రైతులందరికీ కూడా పంటల వారీగా రసాయన ఎరువుల వాడకంపైన, అదే విధంగా యూరియా, నానో యూరియా, నానో డిఎపిల వాడకంపై అవగాహన కల్పించారు. వీటి వాడకం వల్ల రైతులు అధిక దిగుబడి సాధించ వచ్చని తెలిపారు. వ్యవసాయ అధికారులు సూచించే మోతాదు మేరకు పంటల వారీగా ఎరువులను వినియోగించాలని, మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా ఉద్యానశాఖ అధికారి రైతులకు వివరించారు. రైతులు యూరియా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల సేవా కేంద్రంలో పంటల మేరకు యూరియా అందుబాటులో ఉందని తహశీల్దారు సుబ్బారావు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ఆలూడి, కొమరేపల్లి గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నరసింహమూర్తి, ప్రత్యేక అధికారి తహశీల్దారు, ఏఓ, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ బద్రివలికి ఘన సన్మానం



రాష్ట్ర డైరెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర నూర్ భాషా కార్పోరేషన్ డైరెక్టర్‌గా గుత్తి మండలం బేతాపల్లి గ్రామానికి చెందిన టిడిపి మండల కన్వీనర్ షేక్‌బద్రివలిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నూర్ భాషా ముస్లిం వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, సర్పంచు భరత్, సాగునీటి సంఘం అధ్యక్షుడు కేశవనాయుడు, ఆసుపత్రి కమిటీ సభ్యుడు చికెన్ శీన, న్యాయవాది సోమశేఖర్, వీరన్నగౌడ్, తొండపాడు సింగిల్ విండో ఛైర్మన్ శివశంకర్‌యాదవ్, చిన్నరంగప్ప, నరేంద్రయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన మున్సిపల్ అధికారులు

- మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

**గుత్తి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



మ్యాన్‌హోల్‌కు మూత వేస్తున్న దృశ్యం

ఆదమరిచారా... అంతే సంగతులు... అన్న శీర్షికన మంగళవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.

**వార్త ప్రభావం**

మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆధ్వర్యంలో డిఈ హేమచంద్ర, ఏఈ గోవిందప్పలు బుధవారం కటిక బజార్‌కు వెళ్లే రహదారిలో వున్న మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టారు. నూతనంగా ఇనుప జాలరితో మ్యాన్‌హోల్‌కు మూత వేశారు. పటిష్టంగా సిమెంట్ చేయించారు. దీంతో ఆ ప్రాంతవాసులు మున్సిపల్ అధికారులకు, ఛైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం సభను జయప్రదం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన నేపథ్యంలో బుధవారం అనంతపురం నగరంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు విచ్చేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు పర్యటనను జయప్రదం చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ బూచి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, పార్టీ కన్వీనర్లు ఎంకె చౌదరి, బద్రివలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, రమేష్, సర్పంచు భరత్, పార్టీ కార్యదర్శి ప్రసాద్, న్యాయవాది సోమశేఖర్, నాయకులు రవితేజ నారాయణస్వామి, రామకృష్ణ, సునీత, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం : హరీష్ బాబు




బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న హరీష్

**బత్తలపల్లి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

అనంతపురం పట్టణంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ -సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దామని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్కే కళ్యాణమండపంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరై సభ విజయవంతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.జన సమీకరణ,కార్యకర్తల సమీకరణ,భద్రతా ఏర్పాట్లు,వాహన సదుపాయాలు, నాయకులతో సమన్వయం వంటి అంశాలపై విశదీకరణగా చర్చించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 10న అనంతపురంలో జరుగనున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే మైలురాయి కానుందన్నారు.ఈ సభ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాల ప్రాముఖ్యతను ప్రజలకు విపులంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. వివక్షలేని సంక్షేమం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు అవుతున్నాయన్నారు.ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో వ్యవహరించి,సభ ప్రారంభానికి ముందుగానే నిర్ణయించిన సమయానికి ధర్మవరం నియోజకవర్గం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీ వద్ద హాజరు కావాలని సూచించారు. సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు చేరవేసేలా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి మాజీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప,ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ఓబులేసు, నెట్టెం రామకృష్ణ, నారాయణస్వామి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవులు నూర్‌భాషాలకు కేటాయించాలి

**గుత్తి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన నూర్‌భాషా కార్పోరేషన్‌లో డైరెక్టర్‌గా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన బద్రివలిని నియమించడం సమంజసం కాదని నూర్‌భాషా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చాంద్ బాషా, రాష్ట్ర కన్వీనర్ సాదిక్‌బాష, జిల్లా అధ్యక్షుడు వరిగడ్డి షెక్షావలి పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 20 వేలకు పైగా నూర్‌భాషా కులస్తులు వుండగా ముస్లిం వర్గాలకు కేటాయించడం సబబు కాదన్నారు. డైరెక్టర్ పదవులు నూర్‌భాషాలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుళ్లాయిబాబు, మండల ఉపాధ్యక్షుడు వరిగడ్డి మాబు, డిష్ మహమ్మద్, మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

- మహిళలకు తరహాలో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి
- విద్యార్థినులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా




మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ఉరవకొండలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాల విద్యార్థినులతో ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. కళాశాలకు చెందిన వందలాది మంది విద్యార్థినులతో కళాశాల నుండి ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం చేరుకొని అక్కడ ప్రధాన ద్వారం ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం.హరూన్ రషీద్ మాట్లాడుతూ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థినులు చాలీచాలని గదుల్లో, ఆరుబయట చెట్ల కింద విద్యాభ్యాసం కొనసాగించాల్సి వస్తోందన్నారు. కళాశాలలో ఒకేషనల్ కోర్సులు ఎంఅండ్ఏటీ, ఈటీ, ఏఅండ్‌టీ, సెరికల్చర్‌తోపాటు ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులను లేనందుకు విద్యార్థులు గుంతకల్లు, అనంతపురం కళాశాలలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. విద్యార్థుల ఆర్టీసీ రాయితీ బస్ పాసుల చార్జీలు పెంచడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అదే తరహాలో విద్యార్థులకు కూడా ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక మంది పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు బస్ పాసులకు డబ్బులు చెల్లించలేక మధ్యలోనే విద్యాభ్యాసం ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాన్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. కళాశాలలను పాత టైమింగ్‌లో నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ధర్నా అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పట్టణ శాఖ అధ్యక్షులు ఎల్.రాజేష్, నాయకులు కార్తీక్, పవన్, నవదీప్, రమేష్ పాల్గొన్నారు.

# సీఎం గారు..ఉరవకొండ మీదుగా టుంకూరు రైలు మార్గంకై చొరవ తీసుకోండి

-గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



మూడ్ కేశవనాయక్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుంతకల్లు నుండి ఉరవకొండ మీదుగా టుంకూరుకు రైలు మార్గం ఏర్పాటుకై కేంద్ర పెద్దలతో మాట్లాడి చొరవ తీసుకోవాలని గిరిజన ఐక్య సాధన సమితి వ్యవసా ్థపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్ కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్ర, కర్నాటక సరిహద్దులోని పూర్తిగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేసే ఈ రైలు మార్గంను సాధించాలన్నారు. గుంతకల్లు నుండి ఉరవకొండ మీదుగా టుంకూరుకు రైలు మార్గం కళ్యాణదుర్గం, మడకశిర మీదుగా కర్నాటకలోని మధుగిరి మీదుగా కొనసాగేలా 1933లో బ్రిటీష్ పాలకుల హయాంలోనే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఈ బ్రాడ్ గేజ్ రైలు మార్గం ఏర్పాటైతే ఉరవకొండ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని రైతులు, చేతి వృత్తులవారు తమ ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలించి గిట్టుబాటు ధరలకు విక్రయించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. నిరుద్యోగ సమస్యకు కూడా కొంత పరిష్కారం లభిస్తుందని నిరుద్యోగులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తూ జీవనోపాధి పొందడానికి వీలు ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ఆర్ధిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈ విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వివరించి కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి రైలు మార్గం మంజూరు చేయించేలా చూడాలని మూడ్ కేశవనాయక్ కోరారు.

# రాకెట్ల తండాలో దోమల నివారణకు ఫాగింగ్



రాకెట్ల తండాలో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల తండాలో మంగళవారం రాత్రి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ జరిగింది. సర్పంచ్ డి.శివమ్మ దగ్గరుండి కాలనీలో పర్యటిస్తూ పారిశుద్ధ్య కార్మికులచే ఫాగింగ్ చేయించారు. కొన్ని రోజుల క్రితం గ్రామానికి చెందిన తనీష్ అనే ఆరేళ్ల బాలుడు డెంగ్యూ జ్వరం లక్షణాలతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపడుతూ దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహిస్తున్నారు. సర్పంచ్ డి.శివమ్మ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకరోజు ప్రతి శుక్రవారం డ్రైడేను తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్భాటాల కోసం కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం

-వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కె.మంజునాథరెడ్డి

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న కె.మంజునాథరెడ్డి

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తమ ఆర్భాటాల కోసం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసో ందని వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కె.మంజునాథ రెడ్డి విమరి ్శంచారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ తాను ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయనని చెప్పుకొచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభకు 2,987 ఆర్టీసీ బస్సుల్లో జనాన్ని సమీకరిస్తుండటం ప్రజాధనం దుర్విని యోగం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏఒక్క హామీను సక్రమంగా అమలు చేయకుండా అన్ని హామీలు అమలు చేసినట్లు సభలు పెట్టుకోవడంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేయలేదని, డీఎస్సీ నిర్వహణ, నియామకాల్లో పారదర్శనత లోపించిందని, సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలు ఉన్నా పట్టించుకోని ప్రభుత్వం తమ గొప్పలు చెప్పుకోవడానికి సభల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసం అని కె.మంజునాథరెడ్డి ప్రశ్నించారు.

